# సృష్టికర్తను ఎదుర్కొనుట మరియు దేవునితో సమాధానము

నేను విజయవాడలో ఒక సాంప్రదాయక బ్రాహ్మణ కుటుంబములో పుట్టితిని. నేను బరద్వాజ గోత్రమునకు చెందినవాడను. నా పితామహులు (తాతముత్తాతలు) సాంప్రదాయకమైన, ప్రసిద్ధి చెందిన మరియు పేరుగాంచిన ఆలయ పూజారులు. నా విద్యార్థి దశలో, నా స్నేహితులు కమ్యూనిష్టులచేత ఏర్పాటుచేయబడిన రాజకీయ తరగతులకు తీసికొనివెళ్ళిరి.

ఈ తరగతులకు హాజరు అయ్యేటప్పుడు మన దేశములో ఏ విధమైన మతాభిమానము ఉండకూడదని నేనొక తీర్మానము చేసికొంటిని. ఈ విధముగా నేను నాస్తికుడనైతిని. నేను చేరిన రాడికల్ గుంపు ఒక ప్రమాణము చేయవలెనని నన్ను ఒత్తిడి చేసిరి. ఆ ప్రకారముగానే భారత దేశములోని మతాభిమానమును తొలగించుటకు నా శాయశక్తులా ప్రయత్నిస్తానని ప్రమాణము చేసితిని. ఇది నా స్వంత రక్తముతో వ్రాసితిని. నేను ఎంతో మందిని ఇటువంటి వాగ్దానములు చేయుటకు ప్రేరేపించితిని. ఈ విషయముపై వ్యాసములుకూడ వ్రాసి పంచిపెట్టితిని.

ఒక రోజు తెల్లని వస్త్రములు ధరించి, నల్లని పుస్తకములను చేతిలో పట్టుకొనిన కొందరు మనుష్యులు వీధులలో పాటలు పాడుచూ వెళ్ళుచుండిరి. వారు నా ఇంటి దగ్గరికి వచ్చినప్పుడు వారిలో ఒకరు నా ఇంటివైపు చూచుచూ, " భూదిగంతములలోని మనుష్యులారా, నా వైపు చూచి రక్షణను పొందండి. దేవుడొక్కడే యున్నాడు. యేసు క్రీస్తు తప్ప మరి ఏ దేవుడునూ లేడు." అంటే ఈ మనుష్యులు ఏ యితర మతమును అంగీకరించలేదు. యేసు ఒక్కడే మార్గము, ఆయన ద్వారా తప్ప ఎవరును పరలోకము చేరరని వారు ప్రకటించుటకు కొనసాగించిరి. నేను దీనిని విన్నప్పుడు, ఈ విధమైన మతము మన దేశములో ఉండకూడదని తీర్మానించితిని. నేను బహు కోపోద్రేకము గలవాడనై వారిని కొట్టుటకు కర్రకొరకు చుట్టూ వెదకితిని. పై అంచున సింహపు ముఖమును కల్గి క్రింద ఇత్తడి అంచు కల్గిన ఒక కర్రను (నా తాతగారి చేతి కర్ర) కనుగొంటిని. నేను నలభై మందినందరిని కర్రతో కొట్టితిని. చాలమందికి రక్తము కారుట ప్రారంభించినది. కొందరు స్పృహ తప్పిపడిపోయిరి. నా కోపమెంత ఎక్కువగానుండెనంటె ఎటువంటి బలముతో వారిని కొట్టితినో నాకేతెలియదు. వారిలో ఒకరికి తలకు తీవ్రమైన గాయములయ్యేను. నేను ఇంటిలోనికి వెళ్ళి, బట్టలు మార్చుకొని అక్కడ పడియున్నవారి శవాలమీదగుండా నడిచి వెళ్ళితిని. నా పాదముల కంతయు రక్తమంటెను. ఈ సంఘటనానంతరము నేను కొన్ని ప్రాంతములకు జనరల్ సెక్రటరీగా ఎన్నుకొనబడితిని. సెక్రటరీగా భారతదేశమునుండి క్రైస్తవ్యమును రూపుమాపెదనని ప్రమాణము చేయుమని నన్నడిగిరి. క్రైస్తవ సభలు జరుగుచున్న టెంట్లలో అన్ని మూలలా పెట్రోలు పోయుట ద్వారా టెంట్లను దహనము చేయుటకారంభించితిని. చాలమంది క్రైస్తవులను వివిధ రీతులలో హింసించితిని. ఇది జరుగుచుండగా క్రీస్తును విమర్శించుచూ ఒక వ్యాసము వ్రాసెదవా యని అడుగుచూ ఒకానొక మేగజీన్ (పత్రిక) నుండి నాకు ఉత్తరము వచ్చినది. దానికి నేనంగీకరించితిని. క్రీస్తును విమర్శించుటకు సరిపోయినంత సమాచారము సేకరించుటకు అతి కష్టముతో ఒక బైబిలును సంపాదించితిని. నేను బైబిల్‌ను చదువుచుండగా పరిసయ్యులు, యూదులు,

ధర్మశాస్త్రోపదేశకులు మరియు మతాభిమానులు అందరు యేసులో తప్పిదమును వెదకుటకు వచ్చిన సంగతిని తెలుపు యోహాను సువార్త 8వ అధ్యాయములోని 46వ వచనమును కనుగొంటిని.

యేసు "మీలో ఎవరు నా మీద నేర స్థాపన చేయగలరు?" అని అడిగెను. ఇది మానవాళి నంతటిని సవాలు చేసినట్లుంది. అప్పుడు నేరస్థాపన చేయవలెననుకొన్నవారికి తెలియకుండ యేసుకు కొన్ని రహస్య పాపములుండియుండవచ్చునని నేననుకొంటిని. కాబట్టి యేసును గూర్చి మరిఎక్కువగా తెలిసికొనుటకు బైబిలును అతి జాగ్రత్తగా చదువుటకారంభించితిని.

నేను మత్తయి 26:40 చదువుచుండగా ఇక్కడ యేసు ఆయన శిష్యులతో, "ఒక ఘడియయైనను నాతో మేల్కొనియుండలేరా?" అని అడిగెను. యేసుకు భయంవేసినది. అందుచేత తన శిష్యులను మేల్కొలుపుచున్నాడని అనుకొంటిని. ఆయనను పట్టుకొని బంధించాలనుకొనేవాళ్ళకు భయపడే వాడు దేవుడెట్లాకాగలడు? యేసును విమర్శించుచూ ఒక వ్యాసమును వ్రాయుటకు ఇది యొక మంచి అంశమనుకొంటిని. నేను ఇంకను చదువుటకు కొనసాగించితిని. 41వ వచనము ఈ విధంగా చెప్పుచున్నది - " మీరు శోధనలోనికి ప్రవేశించకుండునట్లు మెళకువగా ఉండి ప్రార్థన చేయుడి." ఆయనకు ఏమి సంభవించినను ఆయన శిష్యులు శోధింపబడకూడదని ఇది అర్థమిచ్చుచున్నది? వేరే విధంగా చెప్పవలెనంటే ఆయనను రక్షించుమని వారినడుగుటలేదుగాని వారు శోధనలోనికి ప్రవేశించకుండునట్లు మెళకువగానుండి ప్రార్థన చేయవలెనని చెప్పుచున్నాడని నాకనిపించినది. ఆయనకు ఏ అపాయము సంభవించినను వారు కలవరపడకూడదని ఆయన చెప్పుచున్నాడని నేనాశ్చర్యపడితిని.

ఈ విధంగా నేను యేసు ఒక మంచి వ్యక్తి అని నమ్ముచూ ఈ విషయాలను గూర్చి ఆలోచించు చుండగా కన్నీరు చెంపలమీదుగా కారెను. నన్ను నేను నమ్మలేకపోతిని. నేను 10 సంవత్సరాల వయస్సులో ఉండినప్పుడు ఏడ్చియుండవచ్చును గాని ఇప్పుడు ఏడ్చినట్లు ఎప్పుడునూ ఏడ్వ లేదు. చుట్టా పొగగాని, దుమ్ముగాని లేదు. మరి కన్నీరు ఎందుకు? నేను ఏడ్చుచుంటినని నమ్మలేకపోతిని. నా కన్నీటిని తుడుచుకొంటిని.

అప్పుడు హఠాత్తుగా నేనొక ఊహాతీతమైన అగాధ లోయలోనున్నట్లనిపించినది. ఈ లోయలో నుండి ఎట్లు బయటికి రాగలనోయని విచారపడుచుంటిని. నేను గోడను పట్టుకొని ఆధారముకొరకు వెదకుచున్నట్లనిపించినది. ఇంతలోగా కొంచెము దూరములో సిలువ ఆకారములో ఉన్న ఒక కాంతి కిరణము కనిపించెను. నా ముందు ఒక సన్నని నీటి ప్రవాహమున్నట్లనిపించినది. నాకు ఆ నీరు త్రాగవలెనని కోరిక కల్గినప్పుడు నేను వంగి చూడగా ఆశ్చర్యకరమైన రీతిలో రక్తము కనిపించినది. అది మానవ రక్తము. సిలువ ఆకారములో ఉన్న వెలుగు చాల ప్రకాశవంతముగానుండెను. ఆ రక్త ప్రవాహము ప్రక్కన నడుచుచూ పోవుచున్నప్పుడు ఆ వెలుగు అదృశ్యమయ్యెను. ఒకటి నిలువుగా మరియొకటి అడ్డముగా అమర్చబడియున్న దూలముల దగ్గరికి నేను వచ్చితిని. నేను ముందు చూచిన రక్తము నిలువుగానున్న దూలమునుండి కారుచుండెను. అది ఒక పాతిన చెక్కదూలము.

మోకాలు మీదనున్న మాంసములోనున్న మేకు వలన చితికిన టమాటావలె రక్తము ఎట్లా కారుచున్నది? ఆయన పడవేయబడి. లాగబడియుండవచ్చును. ఏమి జరిగినదోయని చూచుటకు ఆతురతగానుంటిని. చెట్లను ప్రక్కకు జరిపి 3,4 మరియు 5 అంగుళముల మాంసపు ముక్కలు వ్రేలాడుట కనుగొంటిని. అది చాల భయానక మరియు ఘోరమైన దృశ్యము. ఆ దూలము మీదనున్న వ్యక్తిని నేను చూడలేకపోతిని. ఎందుకు ఈ విధంగా చేయబడింది? ఆయన చనిపోయి ఉండేవాడె. అతడు ఎవరిచేతనైనా పొడవబడ్డాడా? లేక శరీరములో సున్నితమైన భాగముపై కొట్టబడ్డాడా ? ఎందుకు ఈ విధంగా చేయబడింది? నేను ముందుకు కొనసాగాలనుకొన్నాను. నా రెండు చేతులు పట్టే విధంగా ఆయన శరీరపు ప్రక్కలో ఒక పెద్ద రంధ్రముండెను. ఆ గాయములో నుండి రక్తము ప్రవహించుచునుండెను. శరీరమంతయు ఎఱ్ఱని రక్తమయమాయెను. శరీరములో చేతులు కనిపించలేదు. నేను చేతులను చూచుటకు కొంత దూరము వెనుకకు వెళ్ళితిని. చేతులలోనికి మేకులు గ్రుచ్చబడెను. అరచేతిలో గ్రుచ్చబడిన మేకు వ్రేలి దగ్గర అర అంగుళము పైకి వచ్చి అరచేతిని చీల్చివేసెను. ఆ అర అంగుళము మాంసము చీలిపోతె ఆయన క్రింద పడడా? నేను ఇంకనూ చూచుటకు కొనసాగించితిని. ఆయన తల మీద ముళ్ళు గ్రుచ్చబడెను. అప్పుడు నేనొక గొప్ప స్వరము, " ఆయన నీ రక్షకుడైన యేసు క్రీస్తు, ఆయన నీ రక్షకుడైన యేసుక్రీస్తు" అని ప్రతిధ్వనించుట వింటిని. నేను భయముతోను తత్తరబాటుతోను ఉంటిని.

ఆయన నిజంగా యేసు క్రీస్తేనా? లోకములో ఎంతో మంది ప్రజలు ఆయనను దేవునిగా నమ్ముతారు. దేవుడు ఎందుకు ఇంత దీనమైన మరియు కఠినమైన స్థితిలో నిస్సహాయంగా సిగ్గుతో వ్రేలాడుచుండెను? తన్నుతానెందుకు రక్షించుకొనలేదు? ఆయన నిజంగా దేవుడైతే తన్నుతాను రక్షించుకొని నా దగ్గరకి రావాలి. నాతో మాట్లాడుచున్న స్వరమువైపు తిరిగితిని. అది మరల నాలుగు మూలలనుండి మరియు నా హృదయాంతరంగములోనుండి " ఆయనయే నీ రక్షకుడైన యేసు, నీవు ఎందుకు  వాదించుచున్నావు? ఆయన యేసు క్రీస్తు" అని ప్రతిధ్వనించెను.

నా  ఆలోచనలు పరుగులిడినవి. ఆయన నిజంగా యేసు క్రీస్తేనా? లోకములోని ప్రజలు ఆయన దేవుడని నమ్ముతారు. అయితే ఎందుకు ఆయన అత్యంత కఠినమైన మరియు దీనమైన స్థితిలో నిస్సహాయంగా సిగ్గుతో వ్రేలాడుచుండెను? తన్నుతాను ఎందుకు రక్షించుకొనలేకపోయినాడు? ఆయన నిజంగా దేవుడయితే సిలువ మీదనుండి దిగి నా దగ్గరికి రావాలి. కాబట్టి ఆయన యేసు క్రీస్తని నాతో నేను చెప్పుకొనుచుంటినా? అప్పుడు నేను ఆయన దేవుడో కాదో నాకు తెలియదు. అయిననూ ఆయనతో నాకేమి పని? అని చెప్పితిని. నేను ఐదు లేక ఆరు అడుగులు వెనుకకు జరిగినప్పుడు, " నా కుమారుడా, దేవుడు లేడని విమర్శించవద్దు. నేనే నీ రక్షకుడైన యేసును. నేను నీ శిక్షను భరించి నీవు చేసిన పాపము నిమిత్తము బాధపడుచున్నాను" అని చెప్పుట వింటిని. ఆయన యేసు క్రీస్తని చెప్పుట నా చెవులతో వింటిని మరియు నేనాయనను చూచితిని. ఇప్పుడు నేనాయనను ముట్టి అనుభవించాలి. ఆయన నిజంగా దేవుడా లేక మానవుడా? నన్ను ముట్టి అనుభవించనీయండి. కాబట్టి నేను ఆయన దగ్గరికి వెనక్కు వెళ్ళుటకారంభించితిని. అప్పుడు నేనొక గొప్ప స్వరము, " భూదిగంత నివాసులారా, నా వైపు చూచి రక్షణ పొందుడి. నేను తప్ప

వేరే ఇతర దేవుడు లేడు.'' అని చెప్పుట వింటిని. అప్పుడు ఆయన ప్రక్కనుండి రక్తము చిందినా ముఖముమీద పడినది. ఆ రక్తము మరుగుచున్న నూనెవలె చాల వేడిగానుండెను. నా కన్నులు మరియు ముఖము కాలిపోవలసియుండెను. చూపులేకుండా నా శేష జీవితమును నేనెట్లు గడపాలి? నేనెందుకు దీనిలో చిక్కుపడితిని? ఆయన దేవుడైయుంటే ఏమైయుండేది? నేను కన్నులు తెరచినప్పుడు నా ముఖము, మధ్యకు తెరువబడిన బైబిలుమీద ఉంచబడియుండుటయూ, నేను నా గదిలోనుండుటయును కనుగొంటిని. నేను యేసును విమర్శించుటకు వ్రాసిన వ్యాసముగల కాగితములన్నియు నా కన్నీటితో తడిచి పూర్తిగా పాడైపోయి పడియుండెను.

నేను ఇంటిలోనుండి బయటకు వచ్చి వీధిలో నిలువబడితిని. అప్పుడు దూరమునుండి ఒక వ్యక్తి నా దగ్గరికి వచ్చుట చూచితిని. నేను అతనిని ముందు ఎక్కడో చూచితినన్న గట్టి నమ్మకము నాకుండెను. అతనికి ఒకవైపు పళ్ళు లేవు. అతడు చాల వికారముగా కనిపించెను. అవును, అతడు నేను కొట్టినప్పుడు పళ్ళు పోగొట్టుకొనిన దేవుని సేవకుడు. నేను అతనిని గుర్తుపట్టినప్పుడు , సిలువ, రక్తము కారుట మరియు ఆ స్వరము వినిపించుటకారంభించెను. నేను ముందుగా గదిలో అనుభవించినదంతయు దైవసేవకునికి తెలిసియుండవచ్చునని నేననుకొంటిని. అయినను నేనతనిని అడిగెదను. నేను ముందు అతనిని కొట్టినందున అతడు వస్తాడో లేదో నాకు సరిగ్గా తెలియదు. నేనతనిని పిలుచుటకు తీర్మానించుకొంటిని. " ఏమండీ, మీతో మాట్లాడవచ్చునా?'' అని అడిగితిని. "యేసు నాకు కనిపించెను. వారు ఎందుకు ఆయనను ఆ విధంగా వ్రేలాడదీసిరి?" " నీవు దహించే నరకాగ్నిలో కాలిపోకూడదని యేసు ఈ బాధలన్ని భరించెను. " అని ఆ వ్యక్తి చెప్పెను. యేసు మన విమోచనార్థమై ఆయన ప్రాణమును సిలువపై అర్పించెనని చాల సమయము వరకు సువార్తను వివరించెను." యేసునందు విశ్వాసముంచితే నీ పాపములు క్షమించబడును." అని చెప్పెను. ఆయన తన గడియారమువైపు చూచెను గనుక ఆయన చేయవలసిన అర్జెంట్ (అగత్యమైన) పని ఏమైనా ఉన్నదా అని అడిగితిని. అవును, నాకు ఒక ప్రార్థన కూడిక ఉన్నది. నేను నీ దగ్గర సెలవు తీసికొంటాను. మనము మరల కలిసెదమని చెప్పెను. " మీరు ప్రార్థన కూడికలో ఏమి చేసెదరు?'' అని ప్రశ్నించాను. " ఓ! మేము పాటలు పాడి దేవుని ఆరాధించెదము. నీలాటి వ్యక్తులకు యేసు ఎట్లా కనిపించునో ప్రజలకు చెప్పెదము." అని అన్నాడు. నేను కూడికకు రావచ్చునా అని అడిగితిని. ఆయన హృదయపూర్వకముగా నన్నాహ్వానించి ప్రార్థన కూడికకు రమ్మనెను. ఆయన ఒక రిక్షాను పిలిచి నన్ను కూడికకు తీసికొని వెళ్ళెను. ఈ కూడికలో యేసు నా పాపములు క్షమియించి నా పాపములన్నిటిని కడిగివేసెను. నేను నా సాక్ష్యమును గవర్నమెంట్ వారికి పంపితిని. 1984, మార్చి 18వ తారీఖున, పదకొండు నెలల తర్వాత, 500 మంది ప్రజల సమక్షములో, నేనవింకనూ పాపినైయుండగనే, క్రీస్తు శ్రమననుభవించి నా కొరకు చనిపోయెను గనుక ఇప్పుడు లేక ఏ సమయములోనైనా నేనాయనకొరకు చనిపోవుటకు సిద్ధముగానున్నాను అని బహిరంగముగా ఒప్పుకొంటిని. నేను బాప్తిస్మము పొందితిని. అప్పుడు గవర్నమెంట్ నాకు ఉద్యోగమునిచ్చినది. కాని కొంతకాలము తర్వాత పూర్తి సమయము ఆయన సేవ చేయుటకు యేసు నన్ను పిలిచెను. నేను నా ఉద్యోగమునకు రాజీనామా ఇచ్చితిని. అప్పటినుండి నేను ఇంటిలోనూ, బయటనూ ఎన్నో శోధన బాధలను ఎదుర్కొంటిని. నా తలిదండ్రులు నన్ను

నిరాకరించి, నన్ను కాదని ఇంటిలోనుండి వెళ్ళగొట్టిరి. నేను ఉన్నపాటున వట్టి చేతులతో ఇల్లు వదిలితిని. కాని నా గొప్ప దేవుడైన యేసుక్రీస్తు ప్రభువు ఎంతోమంది ఆయనే సృష్టికర్త మరియు రక్షకుడని తెలిసికొనునట్లు చేయుటకు నన్ను వాడుకొనుచున్నారు. నేను నా దేశమును పాడుచేయుటకు కొంతవరకు బాధ్యుడను. నా ప్రభువు నా దేశమును అజ్ఞానము, మూఢాచారములు మరియు పేదరికపు సంకెళ్ళనుండి విడిపించాలని నా మనఃపూర్వకమైన ప్రార్థన. దేవుని ప్రేమను వారికి తెలియజేయడమే నా సేవ.

నా దేశజాతి రక్షణ కొరకై నా ప్రభువును నేను సేవించాలని నా ప్రార్థన.

ఎస్.వి.పి.

హైదరాబాదు, ఇండియా.